ఎల్వీప్రసాద్ కంటి ఆస్పత్రికి అరుదైన పురస్కారం



పురస్కారాన్ని అందుకుంటున్న మహావీర్ సి.జైన్

హైదరాబాద్‌సిటీ, జూలై 8 (ఆంధ్రజ్యోతి): ఎల్వీ ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థకు అరుదైన పురస్కారం లభించింది. గుర్గావ్‌లోని హయాత్ రెజెన్సీలో జరిగిన ప్రతిష్ఠాత్మక గ్లోబల్ కార్పొరేట్ సోషల్ రెసాన్స్‌బులిటీ (సీఎస్ఆర్)- ఎన్విరాన్‌మెంటల్ సోషల్ అండ్ గవర్నమెంట్ (ఈఎస్జీ) అవార్డ్స్‌లో ఎల్వీ ప్రసాద్ నేత్ర వైద్యవిజ్ఞాన సంస్థ(ఎల్వీపీఈఐ)కు టాప్ 10 బెస్ట్ ఎన్‌జీవోస్ ఆఫ్ ది ఇయర్ 2024 పురస్కారం అందుకుంది. ఎల్వీపీఈఐ తరఫున పబ్లిక్ రిలేషన్స్, డోనర్ ఎఫైర్స్ బృందంలోని మహావీర్ సి.జైన్ ఈ పురస్కారాన్ని స్వీకరించారు. అవార్డు సాధనలో సిబ్బంది అందరి అవిరాళ కృషి, అంకితభావం, దాతలు, భాగస్వాముల అచంచల మద్దతు ఉందని ఎల్వీపీఈఐ ఎగ్జిక్యూటివ్ అధ్యక్షుడు డాక్టర్ ప్రశాంత్ గర్గ్ పేర్కొన్నారు.


పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

ఇంటింటా ఇన్నోవేటర్ ఆవిష్కరణలు చేపట్టాలి

హైదరాబాద్ సిటీ, జూలై 8 (ఆంధ్రజ్యోతి): ఇంటింటా ఇన్నోవేటర్ ఆవిష్కరణలు చేపట్టాలని కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో సోమవారం ఇంటింటా ఇన్నోవేటర్ కార్యక్రమంపై ఆయన అధికారులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇంటింటా ఇన్నోవేటర్ ఆవిష్కరణలపై విద్యాశాఖతోపాటు ఇతర శాఖల అధికారులు, పాఠశాలల ఉపాధ్యాయులు బస్తీల్లో విస్తృతంగా అవగాహన కల్పించాలని సూచించారు. ఆగస్టు 15న ఆవిష్కరణల ప్రదర్శన ఉంటుందన్నారు. ఆసక్తి కలిగిన వారు ఆవిష్కరణ పేరు, ప్రదర్శనకు సంబంధించిన రెండు నిమిషాల వీడియో, ఆవిష్కరణలకు సంబంధించిన నాలుగు ఫొటోలు, 100 పదాలతో రాసి తెలంగాణ ఇన్నోవేషన్ సెల్ వాట్సాప్ నంబర్: 9100678543కు ఆగస్టు 3వ తేదీ లోపు పంపాలని సూచించారు. అనంతరం కలెక్టర్, అధికారులు ఇంటింటా ఇన్నోవేషన్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వెంకటాచారి, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) కదిరివన్, డీఈఓ రోహిణి, డీఎస్‌ఓ రమేష్, ఈ-డీఎం రజిత, డీపీఆర్‌ఓ ఎం.ఎ కలీం, ఇంటింటా ఇన్నోవేటర్ జిల్లా రిప్రెజెంటేటివ్ వినీత్ సిద్దార్థ్ తదితరులు పాల్గొన్నారు.

'ఉస్మానియా'లో ప్లాస్టిక్ సర్జరీ సేవలు ప్రారంభం

హైదరాబాద్ సిటీ, జూలై8(ఆంధ్రజ్యోతి): ప్రపంచ ప్లాస్టిక్ సర్జరీ రోజును పురస్కరించుకుని ఉస్మానియా జనరల్ ఆస్పత్రిలో ప్లాస్టిక్ సర్జరీ సేవలను సోమవారం ప్రారంభించినట్లు యూనిట్ చీఫ్, ప్రొఫెసర్ డాక్టర్ పలుకూరి లక్ష్మి తెలిపారు. ఈసేవలు 15వతేదీ వరకు అందుబాటులో ఉంటాయని చెప్పారు. పెదవి చీలిక, అంగిలి చీలిక, చెవి లేకుండా పుట్టిన పిల్లలు, జోడించిన వేళ్లు, బొటనవేలు లేకపోవడం, కాలిన మచ్చలు, కాలిన వైకల్యాలు, పోస్ట్ ట్రామా మచ్చలు, బొల్లి పాచెస్, కుష్ఠు వ్యాధి సమస్యలు, చేతి, దవడ కణితులు, పెద్ద, చిన్న రొమ్ములు, తల, ముఖ వైకల్యాలకు చికిత్స అందిస్తారని చెప్పారు. ఆస్పత్రిలోని 202 నంబర్ గల ఓపీ గదిలో సోమవారం నుంచి శనివారం వరకు ప్లాస్టిక్ సర్జన్లు చేసే అన్ని రకల ఆపరేషన్లపై అవగాహన కల్పిస్తారని, తర్వాత శస్త్రచికిత్సలు చేస్తారని వివరించారు.

బైక్‌లను దొంగిలిస్తున్న ముఠా అరెస్టు


కేసు వివరాలను వెల్లడిస్తున్న మాదాపూర్ అడిషనల్ డీసీపీ జయరాంరెడ్డి

రాయదుర్గం, జూలై 8 (ఆంధ్రజ్యోతి): హాస్టళ్లు, హోటళ్ల ఎదుట పార్కు చేసిన ద్విచక్రవాహనాలను దొంగిలిస్తున్న ముఠాను గచ్చిబౌలి పోలీసులు అరెస్ట్ చేశారు. వారి నుంచి 16 బైక్‌లను స్వాధీనం చేసుకున్నా రు. ఈ మేరకు సోమవారం గచ్చిబౌలి పీఎస్‌లో మాదాపూర్ అడిషనల్ డీసీపీ జయరాంరెడ్డి, ఏసీపీ శ్రీకాంత్, ఇన్‌స్పెక్టర్ ఆంజనేయులు కేసు వివరాలను వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన దేవకిషోర్(20), కడియాల వీరవెంకట సత్యనారాయణ(21), ఏసుబాబు(17), సిద్దు(17), దిలీప్(19) బతుకుదెరువు కోసం నగరానికి వలస వచ్చారు. స్విగ్గీఫుడ్ డెలివరీ బాయ్స్‌గా పనిచేస్తుండటంతో వీరందరి మధ్య పరిచయం ఏర్పడింది. సులువుగా డబ్బులు సంపాదించాలనే ఉద్దేశంతో హాస్టళ్లు, కార్యాలయాలు, ఇళ్లు, హోటళ్ల ఎదుట పార్కు చేసిన బైక్‌లను లక్ష్యంగా చేసుకుని దొంగిలించేవారు. వీరిలో ఒకరికి ఓ షోరూంలో టెక్నీకలాన్‌గా పనిచేసిన అనుభవం ఉండడంతో చోరీ చేసిన బైక్‌ల కీసెట్‌లను మార్చేవాడు. వాటిని తక్కువ ధరలకు విక్రయిస్తూ విలాసవంతమైన జీవితానికి అలవాటుపడ్డారు. అయితే, కొంతమంది వాటి పత్రాలు సరిగా లేకపోవడంతో కొనేందుకు నిరాకరించారు. దీంతో ఈ వాహనాలను ఆంధ్రప్రదేశ్‌కు తరలించాలని ప్లాన్ చేశారు. సోమవారం కొండాపూర్ బొటానికల్ గార్డెన్ వద్ద గచ్చిబౌలి పోలీసులు వాహనాలు తనిఖీ చేస్తుండగా అనుమానాస్పదంగా కనిపించిన వీరిని అదుపులోకి తీసుకుని విచారించగా చేసిన దొంగతనాలు వెలుగులోకి వచ్చాయి. వీరు వివిధ పోలీస్‌స్టేషన్ల పరిధిలో దొంగిలించిన 16 బైక్‌లను స్వాధీనం చేసుకుని ఐదుగురిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.


మాట్లాడుతున్న తెలంగాణ మాల సంఘాల జేఏసీ చైర్మన్ రాంచందర్ తదితరులు

ఎస్సై మృతికి కారకులైన అధికారులను తొలగించాలి

- సీఐ, కానిస్టేబుళ్లపై ఎస్సీఎస్టీ అత్యాచార నిరోధక చట్టం పెట్టాలి

ఖైరతాబాద్, జూలై 8 (ఆంధ్రజ్యోతి): దళిత వర్గానికి చెందిన అశ్వారావుపేట ఎస్సై శ్రీనివాస్ మరణానికి కారకులైన సీఐతో పాటు సిబ్బందిని విధుల నుంచి శాశ్వతంగా తొలగించాలని తెలంగాణ రాష్ట్ర మాల సంఘాల జేఏసీ డిమాండ్ చేసింది. సోమవారం ఖైరతాబాద్ మింట్ కాంపౌండ్ అంబేడ్కర్ స్ఫూర్తి భవన్‌లో జరిగిన విలేకరుల సమావేశం రాష్ట్ర కార్యవర్గ సమావేశం నిర్వహించి విలేకరులతో చెరకు రాంచందర్, ప్రతినిధులు మాట్లాడారు. ఆత్మహత్యకు ప్రేరేపించిన అధికారులు, ఉద్యోగులపై ఎస్సీఎస్టీ అత్యాచార నిరోధక చట్టం కింద కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కేసులో బలమైన సాక్ష్యాలను ప్రవేశపెట్టి నిందితులకు కఠిన శిక్షలు పడేలా చేయాలని, సత్వర న్యాయం జరిపేందుకు ఫాస్ట్ ట్రాక్ కోర్టుకు కేసును అప్పగించాలన్నారు. మృతి చెందిన శ్రీనివాస్ కుటుంబ సభ్యుల్లో ఒకరికి గ్రూప్ వన్ ఉద్యోగం ఇవ్వాలని, అయన కుటుంబానికి రూ.రెండు కోట్ల పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమావేశంలో జేఏసీ వర్కింగ్ చైర్మన్లు బేరా బాలకిషన్, మేక వెంకన్న, వైస్ చైర్మన్లు నర్మెట మల్లేష్, గంగాధర్, గడ్డం సత్యనారాయణ, చింతపల్లి కాశ బూనాథ్, అచ్యుతయ్య, కృష్ణ, రమేష్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

రూ. 5 కోట్ల విలువైన డ్రగ్స్ ధ్వంసం

- రాచకొండ కమిషనరేట్ పరిధిలో గత ఏడాది పట్టుబడ్డ డ్రగ్స్


బయోమెడికల్ వేస్ట్ ట్రీట్‌మెంట్ ప్లాంట్‌లో డ్రగ్స్‌ను ధ్వంసం చేస్తున్న డ్రగ్ డిస్పోజబుల్ కమిటీ అధికారులు

హైదరాబాద్ సిటీ, జూలై 8 (ఆంధ్రజ్యోతి): రాచకొండ కమిషనరేట్ పరిధిలో గత ఏడాది పలు కేసుల్లో పట్టుబడ్డ గంజాయితోపాటు పలురకాల డ్రగ్స్‌ను డ్రగ్ డిస్పోజల్ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం ధ్వంసం చేశారు. సీపీ తరుణ్ జోషి ఆదేశాల మేరకు డ్రగ్ డిస్పోజబుల్ కమిటీ చైర్మన్ ఎల్బీనగర్ డీసీపీ ప్రవీణ్ కుమార్, సభ్యులు అడ్మిన్ డీసీపీ పి.ఇందిర, మల్కాజిగిరి ఏసీపీ ఎస్.చక్రపాణి, సీసీఆర్‌బీ ఏసీపీ రమేష్ కుమార్‌ల ఆధ్వర్యంలో తుక్కాపూర్‌లోని బయోమెడికల్ వేస్ట్ ట్రీట్‌మెంట్ ప్లాంట్‌లో డ్రగ్స్‌ను ధ్వంసం చేశారు. కమిషనరేట్ పరిధిలో 23 పోలీస్‌స్టేషన్‌లలో ఏడాది వ్యవధిలో పట్టుబడ్డ 3,484 కిలోల గంజాయి. 402 కిలోల నల్లమందు పౌడర్, 14 గ్రాముల ఎండీఎంఏ, 3.50 కిలోల హాష్ ఆయిల్, 45 గ్రాముల మెఫిడ్రిన్, 958 గ్రాముల చరస్, 100 గ్రాముల గంజాయి చాక్లెట్లు మొత్తం కలిపి రూ.5.03,31,783 విలువైన డ్రగ్స్‌ను సోమవారం అధికారులు ధ్వంసం చేశారు.

రూ.1.90కోట్ల పనులను గాలికొదిలేశారు

ఎమ్మెల్యే మాధవరం


ప్రజల సమస్యలను తెలుసుకుంటున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్ టి.మహేశ్వరి

బేగంపేట, జూలై 8 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ ప్రభుత్వంలో అభివృద్ధి శూన్యమైందని, పెండింగ్‌లో ఉన్న పనులను గాలికి వదిలేసి ప్రజలకు ఇబ్బందులు కలిగేలా అధికారులు వ్యవహరిస్తున్నారని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. సోమవారం నియోజకవర్గం పరిధిలోని బేగంపేట డివిజన్‌లోని పలు ప్రాంతాల్లో కార్పొరేటర్ టి. మహేశ్వరితో కలిసి పర్యటించారు. తాతాచారీ కాలనీ, మాతాజీనగర్‌లలోని పారుతున్న మురుగునీటిని పరిశీలించారు. అనంతరం అధికారులతో జరిగిన సమావేశంలో పలు సమస్యలను కాలనీవాసులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ శాసన సభ ఎన్నికల ముందు డివిజన్‌లో సుమారు రూ.190 కోట్ల వ్యయంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థానలు చేశానన్నారు. ఎన్నికల అనంతరం ఆ పనులను అధికారులు నిలిపివేయడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆగిపోయిన పనులను వెంటనే పూర్తి చేయాలని ఆధికారులను ఆదేశించారు. నూతన పనులకు కావలసిన నిధులను జిల్లా మంత్రులను కలిసి బడ్జెట్ తీసుకొస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదికారులతో పాటు బీఆర్ఎస్ నాయకులు సురేష్‌యాదవ్, శ్రీహరి, నరేష్, ఆరీఫ్ పాల్గొన్నారు.

ఎల్లమ్మ ఉత్సవాలు ముగిసే వరకూ
అప్రమత్తంగా ఉండాలి : డీసీపీ


ఎల్లమ్మ ఆలయం వద్ద ఏసీపీతో మాట్లాడుతున్న డీసీపీ విజయ్‌కుమార్

అమీర్‌పేట, జూలై 8 (ఆంధ్రజ్యోతి): బల్కంపేట ఎల్లమ్మ కల్యాణం ఉత్సవాలు ముగిసే వరకూ పోలీసులు అప్రమత్తంగా ఉండి విధులు నిర్వహించాలని పశ్చిమ మండలం డీసీపీ విజయ్‌కుమార్ ఎస్ఆర్‌నగర్ ఏసీపీ వెంకటరమణ, ఇన్‌స్పెక్టర్ శ్రీనాథ్‌రెడ్డి, పోలీస్ సిబ్బందిని ఆదేశించారు. సోమవారం ఆలయం వద్దకు విచ్చేసిన డీసీపీ పోలీస్ శాఖ చేపట్టిన ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కల్యాణం వీక్షించేందుకు లక్షలాది మంది భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున ఎలాంటి శాంతి భద్రతల సమస్యలు కూడా తలెత్తకుండా పటిష్ఠమైన చర్యలు తీసుకుని అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఆలయం చుట్టు పక్కల ఏర్పాటు చేసిన సబ్ పోలీస్ కంట్రోల్ రూమ్‌లు, ఇతర ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల ద్వారా నిరంతరం నిఘా కొనసాగించాలన్నారు. గొడవలు, కొట్లాటలు, దాడులు, దౌర్జన్యలు చేసే వారిని ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించవద్దని ఆదేశించారు.


ఒడి బియ్యం, పట్టు వస్త్రంతో ఆలయానికి వస్తున్న మాజీ కార్పొరేటర్ శేషుకుమారి

ఎల్లమ్మకు ఒడి బియ్యం, పట్టు వస్త్రం సమర్పణ

అమీర్‌పేట, జూలై, 8 (ఆంధ్రజ్యోతి): నేడు జరగనున్న ఎల్లమ్మ కల్యాణాన్ని పురస్కరించుకుని మాజీ కార్పొరేటర్ శేషుకుమారి బీఆర్ఎస్ మహిళ శ్రేణులతో కలిసి సోమవారం అమ్మ వారికి ఒడిబియ్యం, పట్టు చీరను సమర్పించారు. అనంతరం గర్భగుడిలో ప్రత్యేకపూజలు చేశారు. కార్యక్రమంలో లక్ష్మి, శ్రీలక్ష్మి, రాజేశ్వరి, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

టీడీపీకి పూర్వవైభవం తీసుకొస్తాం: అరవింద్‌కుమార్ గౌడ్


టీడీపీలో పార్టీలో చేరుతున్న వైఎస్సార్ టీపీ నాయకుడు ఎర్రవరపు రమణ

బంజారాహిల్స్, జూలై 8 (ఆంధ్రజ్యోతి): ఏపీలో కొత్త ప్రభుత్వం జోష్‌తో తెలంగాణలో కూడా టీడీపీకి పూర్వవైభవం తీసుకువచ్చేందుకు కృషి చేస్తున్నట్టు ఆ పార్టీ పొలిట్ బ్యూరో సభ్యుడు అరవింద్ కుమార్‌గౌడ్ అన్నారు. వైఎస్సార్‌సీపీ ఖైరతాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఎర్రవరపు రమణ సోమవారం జూబ్లీహిల్స్‌లో ఆయన సమక్షంలో టీడీపీలో చేరారు. ఈ సందర్భంగా అరవింద్‌కుమార్‌గౌడ్ మాట్లాడుతూ గతంలో టీడీపీలో పనిచేసి పార్టీ వీడిన నాయకులు కూడా తిరిగి వచ్చేందుకు ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కూడా తెలంగాణలో పార్టీని పటిష్ఠం చేసేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఖైరతాబాద్ టీడీపీ ఇన్‌చార్జి శ్రీనివాసనాయుడు, గడ్డి శ్రీనివాస్, మహ్మద్ సలీం తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

పంజాగుట్ట, జూలై 8 (ఆంధ్రజ్యోతి): మరమ్మతుల కారణంగా సైఫాబాద్ పరిధిలోని పలు ప్రాంతాల్లో మంగళవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏడీఈ ప్రేమానంద్ పాయ్ తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి ఉదయం 11 వరకు 11కేవీ అనంద్‌నగర్ రేణుక ఎంక్లేవ్ ఫీడర్ పరిధిలోని రేణుకఎంక్లేవ్, రవీంద్రానగర్, జిల్లా పరిషత్ కార్యాలయం వీధి, శ్రీధర్ ఫంక్షన్‌హాల్, గాంధీతాతానగర్, వెంకటరమణ కాలనీలో కొంత భాగం, శాంతినివాస్ అపార్ట్మెంట్ ప్రాంతాల్లో విద్యుత్ ఉండదన్నారు. ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 12 వరకు 11కేవీ అనంద్‌నగర్ ఫీడర్ పరిధిలోని ఆనంద్‌నగర్ ఎస్బీఐ బ్యాంక్, పోస్ట్ ఆఫీస్, తహసీల్దార్ కార్యాలయం, లక్ష్మీ అపార్ట్‌మెంట్, తదితర ప్రాంతాల్లో కరెంట్ సరఫరా ఉండదని ఏడీఈ పేర్కొన్నారు.

ప్రభుత్వ భూమిని కాపాడండి : బీఎస్పీ


తహసీల్దార్ అనితకు వినతి పత్రం ఇస్తున్న బీఎస్పీ కన్వీనర్ రమేష్

బంజారాహిల్స్, జూలై 8 (ఆంధ్రజ్యోతి): బంజారాహిల్స్ రోడ్డు నెంబర్ 5 దేవరకొండ బస్తీలో ప్రైవేటు బిల్డర్ ప్రభుత్వానికి చెందిన స్థలాన్ని ఆక్రమించేందుకు ప్రయత్నిస్తున్నాడని బీఎస్పీ ఖైరతాబాద్ నియోజకవర్గ నాయకులు సోమవారం షేక్‌పేట తహసీల్దార్ అనితారెడ్డికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా బీఎస్పీ నియోజకవర్గ కన్వీనర్ రమేష్ మాట్లాడుతూ రెవెన్యూ అధికారులు భూమిలో సూచిక బోర్డును ఏర్పాటు చేసినప్పటికీ నిర్మాణదారుడు దాన్ని తొలగించేందుకు పలు మార్లు ప్రయత్నించాడని ఆరోపించారు. రెవెన్యూ పటిష్ఠమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తహసీల్దార్ అనితారెడ్డి స్పందిస్తూ స్థలం ఆక్రమణను అడ్డుకోవడంతో ఇప్పటికే నిర్మాణ దారుడిపై బంజారాహిల్స్ పోలీసుస్టేషన్‌లో క్రిమినల్ కేసు నమోదు చేసినట్టు చెప్పారు.

నీలిమ ఆస్పత్రిలో నేడు గర్భిణులకు
ఉచిత వైద్య శిబిరం

ఎర్రగడ్డ, జూలై 8 (ఆంధ్రజ్యోతి): ప్రసవం అనేది పునర్జన్మతో సమానమని అలాంటి విపత్కర పరిస్థితుల్లో కూడా పేద వారైన గర్భిణులు ఆర్థిక స్తోమత లేక ప్రాథమిక పరీక్షలు కూడా చేయించుకోవడం లేదని అలాంటి వారి కోసం నీలిమ హాస్పిటల్ 'నీలిమ 9' పేరుతో ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తోందని ఆసుపత్రి ఎండీ నీలిమా శ్రీనివాస్ తెలిపారు. సోమవారం ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ పేద గర్భిణులకు చేయూతను అందించడానికి ప్రతినెలా ఈ వైద్య శిబిరంలో పేరు నమోదు చేయించుకున్న వారికి ఉచిత మధ్యాహ్న భోజన సదుపాయం కూడా కల్పిస్తున్నట్లు తెలిపారు.


ఫిలింనగర్ బస్తీల్లో పర్యటిస్తున్న జోనల్ కమిషనర్ అనురాగ్ జయంత్, కార్పొరేటర్ వెల్దండ వెంకటేష్

వర్షాల వల్ల తలెత్తే సమస్యలను పరిష్కరిస్తాం: జెడ్‌సీ

బంజారాహిల్స్, జూలై 8 (ఆంధ్రజ్యోతి): వర్షాల కారణంగా తలెత్తిన్న సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని ఖైరతాబాద్ జోనల్ కమిషనర్ అనురాగ్ జయంత్ అన్నారు. వర్షాల కారణంగా ఫిలింనగర్ గౌతంనగర్, బాల్‌రెడ్డినగర్, బసవతారకనగర్‌లో రోడ్లు కొట్టుకుపోయాయని రెండు రోజుల క్రితం కార్పొరేటర్ వెల్దండ వెంకటేష్ జెడ్‌సీకి వినతిపత్రం ఇచ్చారు.

ఈ మేరకు జెడ్‌సీ సోమవారం ఆయా బస్తీల్లో కార్పొరేటర్‌తో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం జెడ్‌సీ మాట్లాడుతూ బస్తీల్లో వర్షం వల్ల కొట్టుకుపోయిన రోడ్ల స్థానంలో కొత్త వాటిని నిర్మిస్తామన్నారు. చెత్త సమస్యను శాశ్వత ప్రాతిపాదికన పరిష్కరించేందుకు త్వరలోనే ఓ కమిటీని వేయనున్నట్టు వెల్లడించారు.

పోలీస్ శాఖలో దళిత సిబ్బంది, అధికారులపై వేధింపులు

పంజాగుట్ట, జూలై 8 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో శాంతిభద్రతల పరిరక్షణలో కీలకపాత్ర పోషిస్తున్న పోలీస్ శాఖలోనే దళిత సిబ్బంది, అధికారులపై వేధింపులు పెరుగుతున్నాయని మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షుడు మన్నె శ్రీధర్‌రావు అన్నారు. సోమవారం బంజారాహిల్స్‌లోని మాలమహానాడు కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ దళిత ఎస్ఐ శ్రీరాములు శ్రీనివాస్ ఆత్మహత్యకు కారణమైన సీఐ జితేందర్‌రెడ్డిని సస్పెండ్‌చేయాలని, మిగతా సిబ్బందిపై కఠినచర్యలు తీసుకోవాలని, మృతుని కుటుంబానికి న్యాయంచేయాలని డిమాండ్ చేశారు. శ్రీనివాస్ భార్య ఫిర్యాదుమేరకు నిందితులపై ఎస్సీ, ఎస్టీఅట్రాసిటీ కేసునమోదు చేయాలన్నారు. మాల ప్రజాసంఘాల జేఏసీ చైర్మన్ గోపాజు రమేష్, మాలమహానాడు రాష్ట్ర ప్రధానకార్యదర్శి ఆనందరావు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు తాలూకా రాజేష్, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు శ్రీనివాస్, నాయకులు కళ్యాణ్, శ్రీకాంత్, కమల్‌కుమార్, ఎల్లస్వామి, జి.హరినాథ్, అక్షయ్, లక్ష్మి, కళ్యాణి పాల్గొన్నారు.

ఓ న్యూస్ చానల్ విలేకరి రిమాండ్

యూసుఫ్‌గూడ, జూలై 8 (ఆంధ్రజ్యోతి): ఓ ప్రైవేట్ న్యూస్ చానల్ రిపోర్టర్‌ను మధురానగర్ పోలీసులు ఎక్స్టార్షన్ కేసులో రిమాండ్‌కు తరలించారు. ఇన్‌స్పెక్టర్ మధుసూధన్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. రహ్మత్‌నగర్ చౌరస్తాలో సుధీర్‌బాబు అనే వ్యక్తి గత నెల 10వ తేదీ ఈవీబైక్ డీలర్‌షిప్ తీసుకుని షోరూమ్ ఏర్పాటు చేశాడు. ఓ విలేకరి వచ్చి డబ్బులు డిమాండ్ చేశాడు. దీంతో సుధీర్‌బాబు ఇవ్వనని చెప్పాడు. దీంతో ఆ విలేకరి తన వ్యాపారం దెబ్బతీసేలా అసత్య ప్రచారం చేశాడని సుధీర్‌బాబు మధురానగర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసులు కేసు నమోదు చేశారు. సోమవారం ఆ విలేకరిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.

గోదావరిలో గల్లంతైన
వ్యక్తి మృతదేహం లభ్యం


హరీష్ మృతదేహం

భద్రాచలం, జూలై 8: భద్రాచలం వద్ద గోదావరిలో ఆదివారం స్నానానికి వెళ్లి గల్లంతైన హైదరాబాద్‌లోని అమీర్‌పేటకు చెందిన హరీష్(29) మృతదేహాన్ని సోమవారం భద్రాచలం సమీపంలోని గోదావరి పాత ఇసుక ర్యాంపు సమీపంలో కనుగొన్నారు. మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి, బంధువులకు అప్పగించారు. మృతుడి సోదరుడి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

సామాజిక న్యాయ స్ఫూర్తి ప్రధాత వైఎస్ఆర్


వైఎస్ఆర్ విగ్రహానికి నివాళుల ర్పిస్తున్న డాక్టర్ వకుళాభరణం కృష్ణమోహన్‌రావు

పంజాగుట్ట, జూలై 8 (ఆంధ్రజ్యోతి): పేదలకు కార్పొరేట్ విద్య, వైద్యం, అనేక సంక్షేమ పథకాలను అందుబాటులోకి తెచ్చిన సమసమాజ దార్శనికుడు దివంగత సీఎం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అని తెలంగాణ బీసీ కమిషన్ చైర్మన్ డాక్టర్ వకుళాభరణం కృష్ణమోహన్‌రావు అన్నారు. వైఎస్ఆర్ 75వ జయంతిని పురస్కరించుకుని సోమవారం పంజాగుట్ట సర్కిల్‌లోని వైఎస్ఆర్ విగ్రహం వద్ద పూలమాలలు వేసి ఆయన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన వైఎస్ఆర్‌తో తనకున్న అనుబంధాన్ని పంచుకుని, వైఎస్ఆర్ సేవలను కొనియాడారు.


మాజీ సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతిని పురస్కరించుకొని పంజాగుట్టలోని ఆయన విగ్రహానికి నివాళులర్పిస్తున్న సికింద్రాబాద్ మాజీ ఎంపీ అంజన్‌కుమార్ యాదవ్, కాంగ్రెస్ సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ మైనార్టీ విభాగం చైర్మన్ మొహమ్మద్ మోసిన్ ఖురేషి, ఎర్రగడ్డ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు దూడల రవిగౌడ్, సత్యనారాయణ తదితరులు.
- ఎర్రగడ్డ, జూలై 8, ఆంధ్రజ్యోతి


మొక్కనాటిన తలసాని శ్రీనివాస్‌యాదవ్

పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలి

సనత్‌నగర్, జూలై 8 (ఆంధ్రజ్యోతి): పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలని, నాటిన ప్రతి మొక్కనూ పరిరక్షించాలని మాజీమంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ పిలుపునిచ్చారు. వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా సోమవారం సనత్ నగర్ బస్టాండ్ వద్ద గల పార్కులో మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్కులతో పాటు బస్తీలు, కాలనీలలో కూడా మొక్కలను నాటడం ద్వారా ఆహ్లాదకరమైన వాతావరణం ఏర్పడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కొలను లక్ష్మి, హార్టికల్చర్ అధికారి జ్యోత్స్నదేవి, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు కొలను బాల్ రెడ్డి, కాలనీవాసులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.


సోమాజిగూడలోని అపరాజిత కాలనీలో మొక్కలు నాటుతున్న కార్పొరేటర్ వనం సంగీత యాదవ్ తదితరులు
- బేగంపేట, జూలై 8 (ఆంధ్రజ్యోతి)

నాలాలలో పూడిక తీయండి : కార్పొరేటర్

యూసుఫ్‌గూడ, జూలై 8 (ఆంధ్రజ్యోతి): వర్షాకాలం ప్రజలకు ఇబ్బందులు ఎదురుకాకుండా నాలాలలో పూడికను తీయాలని, గుంతలుగా ఉన్న రోడ్లకు మరమ్మత్తులు చేయాలని రహ్మత్‌నగర్ కార్పొరేటర్ సీఎన్ రెడ్డి అధికారులకు సూచించారు. సోమవారం జీహెచ్‌ఎంసీ ఏఈ భరత్, డీఈ శ్రీరాములు, వర్క్ఇన్‌స్పెక్టర్ వణిధర్‌తో కలిసి ఆయన డివిజన్‌లో నాలాలను, రోడ్లను పరిశీలించారు.

నేడు జాతీయ విద్యార్థి దినోత్సవం : ఏబీవీపీ

హైదరాబాద్, జూలై 8 (ఆంధ్రజ్యోతి): దేశం కోసం విద్యార్థి ఉద్యమం ప్రారంభమై 76 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా మంగళవారం దేశవ్యాప్తంగా వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఏబీవీపీ యూనివర్సిటీల విభాగం కన్వీనర్ జీవన్ తెలిపారు. ఈ సందర్భంగా జాతీయ జెండా కోసం ప్రాణాలర్పించిన 48మంది అమరులకు జోహార్లు అర్పించనున్నట్లు వివరించారు. విద్యార్థుల కోసం నిరంతరం ఏబీవీపీ పనిచేస్తున్నదని పేర్కొన్నారు. 76 ఏళ్ల సుదీర్ఘ ప్రస్థానంలో ఏబీవీపీకి 54,85,514 మంది సభ్యులు ఉన్నారని జీవన్ తెలిపారు.



పురస్కారాన్ని అందుకుంటున్న మహావీర్ సి.జైన్

ఎల్వీప్రసాద్ కంటి ఆస్పత్రికి అరుదైన పురస్కారం

హైదరాబాద్‌సిటీ, జూలై 8 (ఆంధ్రజ్యోతి): ఎల్వీ ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థకు అరుదైన పురస్కారం లభించింది. గుర్గావ్‌లోని హయాత్ రెజెన్సీలో జరిగిన ప్రతిష్ఠాత్మక గ్లోబల్ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబులిటీ (సీఎస్‌ఆర్)-ఎన్విరాన్‌మెంటల్ సోషల్ అండ్ గవర్నమెంట్ (ఈఎస్జీ) అవార్డ్స్‌లో ఎల్వీ ప్రసాద్ నేత్ర వైద్యవిజ్ఞాన సంస్థ (ఎల్వీపీఈఐ)కు టాప్ 10 బెస్ట్ ఎన్‌జీవోస్ ఆఫ్ ది ఇయర్ 2024 పురస్కారం అందుకుంది. ఎల్వీపీఈఐ తరఫున పబ్లిక్ రిలేషన్స్ డోనర్ ఎఫైర్స్ బృందంలోని మహావీర్ సి.జైన్ ఈ పురస్కారాన్ని స్వీకరించారు. అవార్డు సాధనలో సిబ్బంది అందరి అవిరళకృషి, అంకితభావం, దాతలు, భాగస్వాముల అచంచల మద్దతు ఉందని ఎల్వీపీఈఐ ఎగ్జిక్యూటివ్ అధ్యక్షుడు డాక్టర్ ప్రశాంత్ గర్గ్ పేర్కొన్నారు.

'ఉస్మానియా'లో ప్లాస్టిక్ సర్జరీ సేవలు ప్రారంభం

- 15వ తేదీ వరకు అవగాహన, ఆపరేషన్లు

హైదరాబాద్ సిటీ, జూలై 8 (ఆంధ్రజ్యోతి): ప్రపంచ ప్లాస్టిక్ సర్జరీ రోజును పురస్కరించుకుని ఉస్మానియా జనరల్ ఆస్పత్రిలో ప్లాస్టిక్ సర్జరీ సేవలను సోమవారం ప్రారంభించినట్లు యూనిట్ చీఫ్, ప్రొఫెసర్ డాక్టర్ పలుకూరి లక్ష్మి తెలిపారు. ఈ సేవలు 15వ తేదీ వరకు అందుబాటులో ఉంటాయని చెప్పారు. పెదవి చీలిక, అంగిలి చీలిక, చెవి లేకుండా పుట్టిన పిల్లలు, జోడించిన వేళ్లు, బొటనవేలు లేకపోవడం, కాలిన మచ్చలు, కాలిన వైకల్యాలు, పోస్ట్ ట్రామా మచ్చలు, బొల్లి ప్యాచెస్, కుష్ఠు వ్యాధి సమస్యలు, చేతి, దవడ కణితులు, పెద్ద, చిన్న రొమ్ములు, తల, ముఖ వైకల్యాలకు చికిత్స అందిస్తారని చెప్పారు. ఆస్పత్రిలోని 202 నంబర్ గల ఓపీ గదిలో సోమవారం నుంచి శనివారం వరకు ప్లాస్టిక్ సర్జన్లు చేసే అన్ని రకల ఆపరేషన్లపై అవగాహన కల్పిస్తారని, తర్వాత శస్త్రచికిత్సలు చేస్తారని వివరించారు.


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న తెలంగాణ మాల సంఘాల జేఏసీ చైర్మన్ చెరుకు రాంచందర్ తదితరులు

ఎస్సై మృతికి కారకులైన అధికారులను తొలగించాలి

సీఐ, కానిస్టేబుళ్లపై ఎస్సీఎస్టీ అత్యాచార నిరోధక చట్టం పెట్టాలి

ఖైరతాబాద్, జూలై 8 (ఆంధ్రజ్యోతి): దళిత వర్గానికి చెందిన అశ్వారావుపేట ఎస్సై శ్రీనివాస్ మరణానికి కారకులైన సీఐతో పాటు సిబ్బందిని విధుల నుంచి శాశ్వతంగా తొలగించాలని తెలంగాణ రాష్ట్ర మాల సంఘాల జేఏసీ డిమాండ్ చేసింది. సోమవారం ఖైరతాబాద్ మింట్ కాంపౌండ్ అంబేడ్కర్ స్ఫూర్తి భవన్‌లో జరిగిన విలేకరుల సమావేశం రాష్ట్ర కార్యవర్గ సమావేశం నిర్వహించి విలేకరులతో చెరకు రాంచందర్, ప్రతినిధులు మాట్లాడారు. ఆత్మహత్యకు ప్రేరేపించిన అధికారులు, ఉద్యోగులపై ఎస్సీఎస్టీ అత్యాచార నిరోధక చట్టం కింద కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కేసులో బలమైన సాక్ష్యాలను ప్రవేశపెట్టి నిందితులకు కఠిన శిక్షలు పడేలా చేయాలని, సత్వర న్యాయం జరిపేందుకు ఫాస్ట్ ట్రాక్ కోర్టుకు కేసును అప్పగించాలన్నారు. మృతి చెందిన శ్రీనివాస్ కుటుంబ సభ్యుల్లో ఒకరికి గ్రూప్ వన్ ఉద్యోగం ఇవ్వాలని, ఆయన కుటుంబానికి రూ.రెండు కోట్ల పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమావేశంలో జేఏసీ వర్కింగ్ చైర్మన్లు బెరా బాలకిషన్, మేక వెంకన్న, వైస్ చైర్మన్లు నర్మెట మల్లేష్, గంగాధర్, గడ్డం సత్యనారాయణ, చింతపల్లి కాశబూనాథ్, అచ్యుతయ్య, కృష్ణ, రమేష్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.


బయోమెడికల్ వేస్ట్ ట్రీట్‌మెంట్ ప్లాంట్‌లో డ్రగ్స్‌ను ధ్వంసం చేస్తున్న డ్రగ్ డిస్పోజబుల్ కమిటీ అధికారులు

రూ.5 కోట్ల విలువైన డ్రగ్స్ ధ్వంసం

- రాచకొండ కమిషనరేట్ పరిధిలో గత ఏడాది పట్టుబడ్డ డ్రగ్స్

హైదరాబాద్ సిటీ, జూలై 8 (ఆంధ్రజ్యోతి): రాచకొండ కమిషనరేట్ పరిధిలో గత ఏడాది పలు కేసుల్లో పట్టుబడ్డ గంజాయితోపాటు పలురకాల డ్రగ్స్‌ను డ్రగ్ డిస్పోజల్ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం ధ్వంసం చేశారు. సీపీ తరుణ్ జోషి ఆదేశాల మేరకు డ్రగ్ డిస్పోజబుల్ కమిటీ చైర్మన్ ఎల్‌బీనగర్ డీసీపీ ప్రవీణ్ కుమార్, సభ్యులు అడ్మిన్ డీసీపీ పి.ఇందిర, మల్కాజిగిరి ఏసీపీ ఎస్.చక్రపాణి, సీసీఆర్‌బీ ఏసీపీ రమేష్ కుమార్‌ల ఆధ్వర్యంలో తుక్కాపూర్‌లోని బయోమెడికల్ వేస్ట్ ట్రీట్‌మెంట్ ప్లాంట్‌లో డ్రగ్స్‌ను ధ్వంసం చేశారు. కమిషనరేట్ పరిధిలో 23 పోలీస్‌స్టేషన్‌లలో ఏడాది వ్యవధిలో పట్టుబడ్డ 3,484 కిలోల గంజాయి. 402 కిలోల నల్లమందు పౌడర్, 14 గ్రాముల ఎండీఎంఏ, 3.50 కిలోల హాష్ ఆయిల్, 45 గ్రాముల మెఫిడ్రిన్, 958 గ్రాముల చరస్, 100 గ్రాముల గంజాయి చాక్లెట్లు మొత్తం కలిపి రూ.5.03,31,783 విలువైన డ్రగ్స్‌ను సోమవారం అధికారులు ధ్వంసం చేశారు.



కేసు వివరాలు వెల్లడిస్తున్న మాదాపూర్ అడిషనల్ డీసీపీ జయరాంరెడ్డి

బైక్‌లను దొంగిలిస్తున్న ముఠా అరెస్టు

- 16 ద్విచక్ర వాహనాలు స్వాధీనం

రాయదుర్గం, జూలై 8 (ఆంధ్రజ్యోతి): హాస్టళ్లు, హోటళ్ల ఎదుట పార్కు చేసిన ద్విచక్రవాహనాలను దొంగిలిస్తున్న ముఠాను గచ్చిబౌలి పోలీసులు అరెస్ట్ చేశారు. వారి నుంచి 16 బైక్‌లను స్వాధీనం చేసుకున్నారు. ఈమేరకు సోమవారం గచ్చిబౌలి పీఎస్‌లో మాదాపూర్ అడిషనల్ డీసీపీ జయరాంరెడ్డి, ఏసీపీ శ్రీకాంత్, ఇన్‌స్పెక్టర్ ఆంజనేయులు కేసు వివరాలను వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన దేవకిషోర్(20), కడియాల వీరవెంకట సత్యనారాయణ(21), ఏసుబాబు(17), సిద్దు (17), దిలీప్(19) బతుకుదెరువు కోసం నగరానికి వలస వచ్చారు. స్విగ్గిఫుడ్ డెలివరీ బాయ్స్‌గా పనిచేస్తుండటంతో వీరందరి మధ్య పరిచయం ఏర్పడింది. సులువుగా డబ్బులు సంపాదించాలనే ఉద్దేశంతో హాస్టళ్లు, కార్యాలయాలు, ఇళ్లు, హోటళ్ల ఎదుట పార్కు చేసిన బైక్‌లను లక్ష్యంగా చేసుకుని దొంగిలించేవారు. వీరిలో ఒకరికి ఓ షోరూంలో టెక్నీకలాన్‌గా పనిచేసిన అనుభవం ఉండడంతో చోరీ చేసిన బైక్‌ల కీసెట్‌లను మార్చేవాడు. వాటిని తక్కువ ధరలకు విక్రయిస్తూ విలాసవంతమైన జీవితానికి అలవాటుపడ్డారు. అయితే, కొంతమంది వాటి పత్రాలు సరిగా లేకపోవడంతో కొనేందుకు నిరాకరించారు. దీంతో ఈ వాహనాలను ఆంధ్రప్రదేశ్‌కు తరలించాలని ప్లాన్ చేశారు. సోమవారం కొండాపూర్ బొటానికల్ గార్డెన్ వద్ద గచ్చిబౌలి పోలీసులు వాహనాలు తనిఖీ చేస్తుండగా అనుమానాస్పదంగా కనిపించిన వీరిని అదుపులోకి తీసుకుని విచారించగా చేసిన దొంగతనాలు వెలుగులోకి వచ్చాయి. వీరు వివిధ పోలీస్‌స్టేషన్ల పరిధిలో దొంగిలించిన 16 బైక్‌లను స్వాధీనం చేసుకుని ఐదుగురిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

చెత్త, మట్టి కుప్పలను తొలగించండి

- దుర్వాసన భరించలేకపోతున్నాం
- సమోసా గార్డెన్‌వాసుల ఆవేదన

అడ్డగుట్ట, జూలై 8 (ఆంధ్రజ్యోతి): అడ్డగుట్ట డివిజన్‌లోని సమోసా గార్డెన్ వద్ద పేరుకుపోయిన మట్టికుప్పలు, చెత్తకుప్పల్ని తొలగించకపోవడంతో బస్తీవాసులు తీవ్ర అనారోగ్యానికి గురవుతున్నారు. రాత్రి అయిందంటే చాలు దుర్వాసన భరించలేకపోతున్నామని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అనేకసార్లు జీహెచ్‌ఎంసీ సిబ్బందికి ఫిర్యాదు చేసినా ఎవ్వరూ పట్టించుకోవడంలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. చుట్టుపక్కలవారు మట్టికుప్పలు, చెత్తను వేయడంతో దాదాపు ఏడాదినుంచి పేరుకుపోయి అందులో ఎలుకలు గుంతలు ఏర్పాటుచేసుకుని రాత్రి సమయంలో ఇళ్లలోకి వస్తున్నాయని స్థానికులు చెబుతున్నారు. ప్రతి రోజు రాత్రి సమయంలో చెత్తకుప్పల నుంచి దోమలు వ్యాపించడంతో చిన్నపిల్లలు అనారోగ్యం పాలవుతున్నారు. మట్టికుప్పలను తొలగించాలని సోమవారం మహిళలు నిరసన వ్యక్తం చేశారు. సమస్యని పరిష్కరించాలని అధికారులను కోరారు.


సమోసా గార్డెన్ వద్ద పేరుకుపోయిన మట్టి, చెత్త కుప్పలు


నిరసన వ్యక్తం చేస్తున్న స్థానిక మహిళలు

జ్వరాల బారిన పడుతున్నాం



గత ఏడాది నుంచి తుకారాం గేట్ సమోసా గార్డెన్ వద్ద పేరుకుపోయిన మట్టి కుప్పల కారణంగా బస్తీవాసులు అనారోగ్యానికి గురవుతున్నారు. పదే పదే జీహెచ్‌ఎంసీ అధికారులకు లిఖితపూర్వకంగా ఫిర్యా దు చేశాం. ఫోన్ ద్వారా ఫిర్యాదు చేసినా ఇంత వరకు ఎవరు రావడంలేదు. బస్తీవాసులంతా కలిసి రెండు రోజుల్లో జీహెచ్‌ఎంసీ డిప్యూటీ కమిషనర్‌ను కలుస్తున్నాం. సమస్య పరిష్కరించకుండా అధికారులు జాప్యం చేస్తున్నారు.

- రాములీల, స్థానికురాలు


సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే శ్రీగణేష్, కాంగ్రెస్ నాయకులు

సమస్యలను గుర్తించి పరిష్కరించాలి

- ఎమ్మెల్యే శ్రీగణేష్

రెజిమెంటల్‌బజార్, జూలై 8 (ఆంధ్రజ్యోతి): ప్రజలు ఫిర్యాదు చేసే వరకు రాకముందే అయా శాఖల అధికారులు అప్రమత్తంగా ఉంటూ క్షేత్రస్థాయిలో పర్యటించి, సమస్యలను గుర్తించి పరిష్కరించాలని కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ అన్నారు. ఏడాది కాలంగా పెండింగ్‌లో ఉంటున్న మోండా డివిజన్ రెజిమెంటల్‌బజార్‌లో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు రూ.19.70లక్షల నిధులు మంజూరు చేయించి, సోమవారం పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తాగునీరు, డ్రైనేజీ, విద్యుత్, రోడ్లుతోపాటు ఏమైనా సమస్యలుంటే తన దృష్టికి తీసుకొస్తే సాధ్యమైనంత తక్కువ సమయంలో అయా శాఖల అధికారులతో మాట్లాడి పరిష్కారం అయ్యేలా కృషిచేస్తానని తెలిపారు. నంబర్ 1 పాఠశాల పక్కన చెత్తను డంపు చేస్తుండటంతో దుర్వాసనతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని, చెత్త వేయకుండా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యేకు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయులు ఫిర్యాదుచేశారు. అనంతరం మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా అయన చిత్రపటానికి నివాళులు అర్పించి, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కొంతం దీపిక, కాంగ్రెస్ సీనియర్ నాయకులు అల్లాడి గౌరిశంకర్, బాబురావు, నందికంటి రవి, సంతోష్ యాదవ్, మాజీ కోఆప్షన్ సభ్యులు నర్సింహముదిరాజ్, డీఈ అంజనేయులు, ఏఈ రవీందర్,ఈఈ సుదర్శన్, వాటర్ వర్క్స్ మేనేజర్ హకీం తదితరులు పాల్గొన్నారు.


కట్టమైసమ్మ ఆలయ హుండీ లెక్కింపులో పాల్గొన్న కార్పొరేటర్ సామల హేమ

కట్టమైసమ్మ ఆలయ హుండీ లెక్కింపు

బౌద్ధనగర్, జూలై 8 (ఆంధ్రజ్యోతి): చిలకలగూడలోని ప్రతిష్ఠాత్మకమైన కట్టమైసమ్మ, నల్లపోచమ్మ ఆలయ హుండీని సోమవారం భక్తుల సమక్షంలో లెక్కించారు. మూడునెలల హుండీ ఆదాయం లక్షా ఇరవైనాలుగు వేల మూడు రూపాయలు వచ్చినట్లు కార్యనిర్వహణాధికారి మహేందర్‌గౌడ్ తెలిపారు. ఈ హుండీ లెక్కింపులో సీతాఫల్‌మండి డివిజన్ కార్పొరేటర్ సామల హేమ, ఆలయ కమిటీ సభ్యులు దేవేందర్‌యాదవ్, జగన్, బీఆర్‌ఎస్ నాయకులు సాయియాదవ్, మురళి తదితరులు పాల్గొన్నారు.


సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన అడ్డగుట్ట కార్పొరేటర్ లింగాని ప్రసన్నలక్ష్మి

సీసీ రోడ్డు పనులకు కార్పొరేటర్ శంకుస్థాపన

అడ్డగుట్ట, జూలై 8 (ఆంధ్రజ్యోతి) : సికింద్రాబాద్ అడ్డగుట్ట డివిజన్‌లోని వెంకట్‌నగర్‌లో జరుగుతున్న సీసీ రోడ్డు మెట్ల దారి నిర్మాణ పనులకు అడ్డగుట్ట డివిజన్ కార్పొరేటర్ లింగాని ప్రసన్నలక్ష్మి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత కొంతకాలంగా రోడ్డు మెట్లదారి సరిగ్గాలేక స్థానిక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. బస్తీవాసుల సమస్య తీవ్రతను తెలుసుకున్న కార్పొరేటర్ వెంటనే సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో జీహెచ్‌ఎంసీ ఏఈ వేణు, బీఆర్‌ఎస్ నాయకులు లింగాని శ్రీనివాస్, శ్రీనివాస్‌గౌడ్, పొన్నాల రాజు, ఎల్లయ్య, వసంత, ఎడ్లూరి రవి, అమర్, దేవయ్య, శ్రీరామ్ నాయక్, శ్రీరాములు, ఇస్మాయిల్, శంకర్, మోహన్, రాజు, మహేందర్‌లు పాల్గొన్నారు.


మంత్రి పొన్నం ప్రభాకర్‌ను సత్కరిస్తున్న లష్కర్ జిల్లా సాధన సమితి సభ్యులు

మంత్రి పొన్నం ప్రభాకర్‌ను సత్కరించిన లష్కర్‌జిల్లా సాధన సమితి సభ్యులు

బౌద్ధనగర్, జూలై 8 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ ప్రభుత్వం ఆషాడ బోనాలకు ఇరవై కోట్ల నిధులు కేటాయించటంతో సికింద్రాబాద్‌కు చెందిన లష్కర్ జిల్లా సాధన సమితి సభ్యులు మంత్రి పొన్నం ప్రభాకర్‌ను సత్కరించారు. సోమవారం ఆయన నివాసంలో లష్కర్ జిల్లా సాధనసమితి అధ్యక్షుడు గుర్రం పవన్‌కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో ప్రధానకార్యదర్శి సాదం బాలరాజుయాదవ్, ఉపాధ్యక్షులు శైలేందర్, జగదీష్‌గౌడ్, శ్రీకాంత్‌రెడ్డి, కృష్ణముదిరాజ్, జగ్గయ్య తదితరులు హైదరాబాద్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్‌కు శాలువా కప్పి, గజమాలతో ఘనంగా సన్మానం చేశారు. ఇటీవల మంత్రిని కలిసి బోనాల పండుగకు ఇరవైఐదు కోట్లు నిధులు కేటాయించాలని కోరామన్నారు.

రోడ్డుకు అడ్డంగా ఉన్న ఇళ్లను తొలగించండి

- ప్రజావాణిలో ఫిర్యాదు

అడ్డగుట్ట, జూలై 8 (ఆంధ్రజ్యోతి): తుకారాంగేట్ నుంచి షేనాయ్ నర్సింగ్ వైపు (ఇందిరాగాంధీ విగ్రహం) వైపున రోడ్డుకు అడ్డంగా ఉన్న ఇళ్లను తొలగించాలని కోరుతూ తుకారాంగేట్‌కు చెందిన బీజేపీ సీనియర్ నాయకుడు నర్సింగ్‌రావు సోమవారం సికింద్రాబాద్ జీహెచ్‌ఎంసీ కార్యాలయంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా నర్సింగ్‌రావు సోమవారం తుకారాంగేట్‌లో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. 1989 మే 30న తుకారాంగేట్ ఏరియాలో కొంతమేరకు రోడ్డుకు అడ్డంగా ఉన్న ఇళ్లను తొలగించి, ఇంటి యజమానులకు జీహెచ్‌ఎంసీ నుంచి డబ్బుల రూపంలో చెక్కులు పంపిణీ చేసింది. మారుతున్న కాలం, పెరుగుతున్న ట్రాఫిక్‌కు అనుగుణంగా తుకారాంగేట్‌లో ప్రతిరోజు ట్రాఫిక్ తీవ్రంగా పెరిగిపోవడంతో వాహనదారులు ఇబ్బందులుపడుతున్నారు. అయితే కూల్చివేయని కొన్ని ఇళ్లను ఇంత కాలంగా జీహెచ్‌ఎంసీ అధికారులు వదిలేశారు. ఆ ఇళ్లను వెంటనే రోడ్డు డివైడర్‌లో భాగంగా కూల్చివేయాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. తుకారాంగేట్ నుంచి ఇందిరాగాంధీ విగ్రహం మీదుగా ఎడమ వైపు నుంచి అడ్డగుట్ట షేనాయ్ నర్సింగ్ వైపు వరకు రోడ్డుకు దగ్గరగా కొన్ని దుకాణాలు, ఇళ్లు ఉన్నాయని, వాటిని వెంటనే తొలగించి రోడ్డు వెడల్పు చేయాలని, ప్రణాళికా చర్యలు చేపట్టాలని ప్రజావాణిలో కోరారు. (ప్రజావాణి ఫిర్యాదు ఐడీ నెంబరు - 807244716451)


పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న కలెక్టర్

ఇంటింటా ఇన్నోవేటర్ ఆవిష్కరణలు చేపట్టాలి

హైదరాబాద్ సిటీ, జూలై 8 (ఆంధ్రజ్యోతి): ఇంటింటా ఇన్నోవేటర్ ఆవిష్కరణలు చేపట్టాలని కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో సోమవారం ఇంటింటా ఇన్నోవేటర్ కార్యక్రమంపై ఆయన అధికారులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇంటింటా ఇన్నోవేటర్ ఆవిష్కరణలపై విద్యాశాఖతోపాటు ఇతర శాఖల అధికారులు, పాఠశాలల ఉపాధ్యాయులు బస్తీల్లో విస్తృతంగా అవగాహన కల్పించాలని సూచించారు. ఆగస్టు 15న ఆవిష్కరణల ప్రదర్శన ఉంటుందన్నారు. ఆసక్తి కలిగినవారు ఆవిష్కరణ పేరు, ప్రదర్శనకు సంబంధించిన రెండు నిమిషాల వీడియో, ఆవిష్కరణలకు సంబంధించిన నాలుగు ఫొటోలు, 100 పదాలతో రాసి తెలంగాణ ఇన్నోవేషన్ సెల్ వాట్సప్ నంబర్: 9100678543కు ఆగస్టు 3వ తేదీ లోపు పంపాలని సూచించారు. అనంతరం కలెక్టర్, అధికారులు ఇంటింటా ఇన్నోవేషన్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వెంకటాచారి, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) కదిరివన్, డీఈఓ రోహిణి, డీఎస్ఓ రమేష్, ఈ-డీఎం రజిత, డీపీఆర్ఓ ఎం.ఏ కలీం, ఇంటింటా ఇన్నోవేటర్ జిల్లా రిప్రెజెంటేటివ్ వినీత్ సిద్ధార్థ్ తదితరులు పాల్గొన్నారు.

నేడు జాతీయ విద్యార్థి దినోత్సవం

ఏబీవీపీ కన్వీనర్ జీవన్

హైదరాబాద్, జూలై 8 (ఆంధ్రజ్యోతి): దేశం కోసం విద్యార్థి ఉద్యమం ప్రారంభమై 76 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా మంగళవారం దేశవ్యాప్తంగా వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఏబీవీపీ యూనివర్సిటీల విభాగం కన్వీనర్ జీవన్ తెలిపారు. ఈ సందర్భంగా జాతీయ జెండా కోసం ప్రాణాలర్పించిన 48మంది అమరులకు జోహార్లు అర్పించనున్నట్లు వివరించారు. విద్యార్థుల కోసం నిరంతరం ఏబీవీపీ పనిచేస్తున్నదని పేర్కొన్నారు. 76 ఏళ్ల సుదీర్ఘ ప్రస్థానంలో ఏబీవీపీకి 54,85,514 మంది సభ్యులు ఉన్నారని జీవన్ తెలిపారు.


ఎన్నికైన దక్కన్ మానవ సేవా సమితి ప్రతినిధులు

దక్కన్ మానవ సేవా సమితి కార్యవర్గం ఎన్నిక

సికింద్రాబాద్, జూలై 8 (ఆంధ్రజ్యోతి): సికింద్రాబాద్ ఉజ్జయినీ మహాకాళి బోనాల జాతర నేపథ్యంలో దక్కన్ మానవ సేవాసమితి నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. బోనాల జాతర సందర్భంగా అటు అమ్మవారికి, ఇటు ఆలయానికి విచ్చేసే భక్తులకు దశాబ్దాలుగా సేవలందిస్తున్న దక్కన్ మానవ సేవాసమితి సర్వసభ్య సమావేశం ఆదివారం మహాకాళి ఆలయంలో జరిగింది. కొంకా రఘుమోహన్, అత్తెల్లి మల్లికార్జున్‌గౌడ్‌ల ఆధ్వర్యంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. జాతర అధ్యక్షునిగా ధరంవీర్ ఆర్య, కార్యనిర్వాహక అధ్యక్షునిగా కొంకా రఘుమోహన్, కార్యదర్శిగా సి.కె.నర్సింగ్‌రావు, ప్రధాన కార్యదర్శులుగా వజమాల దయానంద్‌రావు, అత్తెల్లి మల్లికార్జున్‌గౌడ్, రిసెప్షన్ కమిటీ చైర్మన్‌గా కె.వి.వినీల్‌కుమార్, వైస్ చైర్మన్‌గా శ్రవణ్ కుమార్, ఫుడ్‌కమిటీ కన్వీనర్‌గా సీహెచ్.శ్రీనివాస్, ప్రచార కమిటీ కన్వీనర్‌గా గున్నాల రవికాంత్‌లు ఎన్నికయ్యారు. అలాగే ఉపాధ్యక్షులుగా ఎ.రాజ్‌కుమార్, చిదంబరం, హరిబాబు, శీలంసాయి, విశాల్, సంయుక్త కార్యదర్శిగా శీలం అనురాగ్, ఆకుల రమేష్, పట్నం కిరణ్, సందీప్‌వర్మ, తారాచన్‌శర్మ, కోశాధికారిగా గోపిశెట్టి ప్రభాకర్, కాటారం నర్సింగ్ రావులు ఎన్నికయ్యారు.

డ్రైనేజీ వ్యవస్థను ఆధునికీకరించాలి

- కార్పొరేటర్ సుప్రియా నవీన్ గౌడ్

ముషీరాబాద్, జూలై 8 (ఆంధ్రజ్యోతి): ముషీరాబాద్ డివిజన్‌లో పెరిగిన జనాభాకు అనుగుణంగా డ్రైనేజీ వ్యవస్థను ఆధునికీకరించాలని ముషీరాబాద్ డివిజన్ కార్పొరేటర్ సుప్రియా నవీన్ గౌడ్ అన్నారు. సోమవారం డివిజన్‌లోని భారత్ సేవా సమాజ్ కమ్యూనిటీ హాల్ నుంచి బాపూజీనగర్ ప్రధాన రోడ్డు వరకు రూ. 5 లక్షలతో చేపట్టిన డ్రైనేజీ పైప్‌లైన్ నిర్మాణ పనులను కార్పొరేటర్ సుప్రియా నవీన్ గౌడ్ జలమండలి అధికారులతో కలిసి పరిశీలించారు. పెండింగ్‌లో ఉన్న నిర్మాణ పనులను డ్రైనేజీ, మంచినీటి పైప్‌లైన్ నిర్మాణ పనులను వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు.

ఇంటి తాళాలు పగులగొట్టి బంగారు ఆభరణాలు చోరీ

నేరేడ్‌మెట్, జులై 8 (ఆంధ్రజ్యోతి): ఇంటి తాళాలు పగులగొట్టి బంగారం దోచుకెళ్లిన సంఘటన నేరేడ్‌మెట్ పోలీసుస్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. తూర్పుచంద్రగిరికాలనీలో నివాసముండే బీ.రవీందర్ (36) రైల్వే ఉద్యోగి. అయితే, రెండు నెలల నుంచి అతను కాకతీయనగర్‌లో అద్దె ఇంట్లో నివాసముంటున్నాడు. అప్పుడప్పుడు చంద్రగిరి కాలనీలోని తన ఇంటికి వెళ్లి చూసుకొంటున్నాడు. అదే అలవాటుగా సోమవారం తన సొంత ఇంటికి వెళ్లి చూడగా గుర్తుతెలియని వ్యక్తులు ఇంటి తలుపులు, తాళాలు పగులుగొట్టి ఉన్నాయి. ఇంట్లో ఉన్న 15.5 తులాలు బంగారు అభరణాలు చోరీకి గురైనాయి. వెంటనే అతను నేరేడ్‌మెట్ పోలీసులకు సమాచారం అందించగా ఘటనా స్థలానికి చేరుకొన్న పోలీసులు క్లూస్ టీమ్‌ను రప్పించి, వేలి ముద్రలు సేకరించి పరిసర ప్రాంతాల్లోని సీసీ కెమెరాలను పరిశీలిస్తున్నారు. బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ సందీప్‌కుమార్ తెలిపారు.

పోలీసులపై దురుసుగా ప్రవర్తించిన మహిళలపై కేసు నమోదు

అల్వాల్, జూలై 8 (ఆంధ్రజ్యోతి): అల్వాల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో కేసులను రాజీ చేయిస్తామని అడ్డగోలుగా సంపాదిస్తున్న మహిళలపై అల్వాల్ పోలీసులు సోమవారం కేసు నమోదుచేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. అల్వాల్‌లోని వివిధ ప్రాంతాల్లో నివసించే బబిత, నవ్య, జ్యోతియాదవ్ తాజాగా ఓ అత్యాచార కేసు విషయంలో పోలీసులతో వాదనకు దిగారు.

అంతకుముందే ఫిర్యాదుదారులతో ఒప్పందం కుదుర్చుకున్నారు. నిందితుడిని అరెస్ట్ చేయిస్తే ఇంత, రిమాండ్ చేయిస్తే పెద్ద మొత్తంలో డబ్బులు ఇవ్వాలని ఒక అంగీకారానికి వచ్చారు. ఈ క్రమంలో సదరు మహిళలు అత్యాచార కేసు నిందితుడిని అరెస్ట్ చేయాలని పోలీసు అధికారులపై ఒత్తిడి తీసుకువచ్చారు. పోలీసు అధికారి అని కూడా చూడకుండా రెచ్చిపోయి అసభ్య పదజాలంతో దూషించారు. దీంతో పోలీసులు బబిత, నవ్య, జ్యోతియాదవ్‌లపై కేసు నమోదు చేశారు.

జర్నలిస్ట్ కృష్ణారెడ్డిపై దాడి దుర్మార్గం

- హెచ్‌యూజే, టీడబ్ల్యూజేఎఫ్

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి క్రీడాప్రతినిధి): ప్రముఖ తెలుగు దినపత్రికలో రిపోర్టర్‌గా పనిచేస్తున్న ఆర్.కృష్ణారెడ్డిపై రెండ్రోజుల కిందట జరిగిన దాడిని హెచ్‌యూజే, టీడబ్ల్యూజేఎఫ్ జర్నలిస్టు సంఘాలు తీవ్రంగా ఖండించాయి. సోమవారం హెచ్‌యూజే అధ్యక్షుడు అరుణ్‌కుమార్, కార్యదర్శి బి.జగదీశ్వర్ మాట్లాడుతూ అన్యాయంగా కృష్ణారెడ్డిపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. శుక్రవారం రాత్రి తన విధులు ముగించుకుని ద్విచక్ర వాహనంపై ఇంటికి వెళ్తున్న కృష్ణారెడ్డిని కంటోన్మెంట్ బీజేపీ నాయకుడు బానుక మల్లికార్జున్ కొడుకు సూరజ్, అతడి స్నేహితుడు బోయిన్‌పల్లి సెంటర్ పాయింట్ వద్ద దాడి చేశారని వెల్లడించారు. హారన్ కొట్టినా సైడ్ ఇవ్వలేదనే నెపంతో మద్యం సేవించి ఉన్న దుండగులు, కృష్ణారెడ్డిపై పాశవికంగా దాడి చేశారని తెలిపారు. బోయిన్‌పల్లి పోలీసు స్టేషన్‌లో రెండ్రోజుల కిందట ఫిర్యాదు చేసినా ఇప్పటివరకు ఎఫ్‌ఐఆర్ నమోదు చేయకపోవడాన్ని నిలదీశారు. మంగళవారం ఉదయం లోపు నిందితులను అరెస్టు చేయకపోతే, మధ్యాహ్నం పోలీస్ స్టేషన్ ముందు ధర్నా చేస్తామని హెచ్చరించారు.

కంటోన్మెంట్ ప్రజలతో వైఎస్‌ఆర్‌ది ప్రత్యేక అనుబంధం

- కంటోన్మెంట్ బోర్డు

మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్

బోయిన్‌పల్లి, జూలై 8 (ఆంధ్రజ్యోతి): దివంగత మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డికి కంటోన్మెంట్ ప్రజలతో ప్రత్యేక అనుబంధం ఉండేదని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపనప్రతాప్ అన్నారు. సోమవారం మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి జయంతి సందర్భంగా బోయిన్‌పల్లి బాపూజీనగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో కాంగ్రెస్ పార్టీ మైనారిటీ విభాగం ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ క్రమంలో విద్యార్థులకు పండ్లు, బిస్కెట్స్ పంపిణీ చేసి కేక్ కట్ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రక్షణ మంత్రిత్వశాఖ ఆధీనంలో ఉన్న కంటోన్మెంట్ బోర్డు పరిధిలో మహిళా సంఘాలు ఏర్పాటు, పావలా వడ్డీ రుణాలు అందజేశారని అన్నారు. నియోజకాభివృద్ధికి నిధులు విడుదలచేశారని తెలిపారు. ప్రజల నాయకుడిగా కంటోన్మెంట్ ప్రజల గుండెల్లో నిలిచారని అన్నారు. కార్యక్రమంలో మహమ్మద్ సిరాజ్, అజిత్ కల్యాణ్, శ్రీకాంత్, వరప్రసాద్, పాఠశాల హెచ్‌ఎం ఆశీర్వాదం, ఉపాధ్యాయులు షెడెక్ పాల్గొన్నారు.


ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పండ్లు, బిస్కెట్లను పంచుతున్న జంపన ప్రతాప్


వై.ఎస్.ఆర్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ కే.నరసింహన్ తదితరులు

తిరుమలగిరి : మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు బొల్లారంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోమవారం టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ కే.నరసింహన్ ఆధ్వర్యంలో జరిగాయి. వై.ఎస్.ఆర్ చిత్రపటాన్ని ఏర్పాటు చేసి, పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కాంగ్రెస్ సీనియర్ నాయకులు జీ.వీ.బాల్‌రాజ్, వినోద్, సుశీల్, శ్రీధర్ యాదవ్, అశోక్ పాల్గొన్నారు.